**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.17.07.2018.**

# <u>తాళాలు పగల కొట్టి ఇంటి దొంగతనాలకు పాల్పడిన రెండు కేసులలో</u>

# <u>నిందితుడికి ఆరు నెలలు జైలు శిక్ష</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని సూర్యరావుపేట పోలీస్‌స్టేషన్‌నలో **నమోదైన క్రైం.నెంలు. 106,108/2015 సెక్షన్ 457, 454, 380 ఐ.పి.సి** కేసులో నిందితుడైన విజయవాడ, కృష్ణలంకకు చెందిన బత్తు వంశీ కృష్ణ(21)కు ఈ రోజు అనగా ది.17.07.2018న 3వ అడిషినల్ ఛీఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు ఒక కేసులో నాలుగు నెలలు మరియు మరో కేసులో ఆరు నెలలు జైలు శిక్ష విధించడం జరిగింది.

విచారణలో...విజయవాడ, సూర్యరావుపేట, గోవింద రాజులనాయుడు వీధిలో నివాసముంటున్న పుట్టి మేరీ నిర్మలా కుమారి(58) అను అమె ది.07.04.2015వ తేది ఉదయం 10 గంటలకు వారు ఉంటున్న ఇటి క్రింది పోర్షనులో చూచుకొనగా పై నిందితుడు యాక్సా బ్లేడు సహాయంతో తాళామును కొసి ఇంటిలోని బంగారు వస్తువులు దొంగిలించడం జరిగింది.

విజయవాడ, సూర్యరావుపేట, కోవెలమూడి వారి వీధిలో నివాసముంటున్న వేలూరి శ్రీనివాస రెడ్డి(52) అను అతను ది.07.04.2015వ తేది ఉదయం 7 గంటలకు పనిమీద బయటకు ఇంటికి తాళాం వేసి వెళ్ళి తిరిగి సాయంత్రం 7 గంటలకు వచ్చి చూడగా పై నిందితుడు ఇంటికి వెసిన తాళామును ఇరగకొట్టి ఇంటిలోని నగదు మరియు బంగారం దొంగిలించడం జరిగింది.

ఈ క్రమంలో భాదితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సూర్యరావుపూట పోలీస్‌స్టేషన్‌లలో కేసు నమోదు చేయగా, సిసిఎస్ పోలీసువారు దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, కృష్ణలంకకు చెందిన బత్తు వంశీ కృష్ణ(21)పై కేసు నిరూపించ బడటంతో, 3వ అడిషినల్ ఛీఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ జి.వెంకటేశ్వర్లు గారు, ఈ రోజు అనగా ది.17.07.2018న నిందితునకు ఒక కేసులో నాలుగు నెలలు మరియు మరో కేసులో ఆరు నెలలు జైలు శిక్ష విధించడం జరిగింది.

---xx---